# కాంగ్రెస్‌వి అమలుకాని హామీలు

- అభివృద్ధి చెందాలంటే బీఆర్‌ఎస్‌ను గెలిపించాలి
- ప్రచారంలో ఎమ్మెల్యే సతీమణి బండ్ల జ్యోతి



గద్వాలలో ప్రచారం నిర్వహిస్తున్న బండ్ల జ్యోతి

గద్వాల, నవంబర్ 23 : అధికారంలోకి రావడానికి కాంగ్రెస్ నాయకులు ఆచరణ కాని హామీలు ఇస్తున్నారని వారి హామీలు నమ్మి ప్రజలు ఓటు వేస్తే తర్వాత కర్ణాటక ప్రజలు ఎదుర్కొంటున్న కష్టాలు మనం ఎదుర్కోవాల్సి వస్తుందని వారి హామీలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే సతీమణి బండ్ల జ్యోతి అన్నారు. గురువారం 17,18 వార్డులో కౌన్సిలర్ నరహరిగౌడ్‌తో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఏర్పాటు, గద్వాల ఎమ్మెల్యేగా కృష్ణమోహన్‌రెడ్డి గెలిచిన తర్వాత గద్వాల మున్సిపాల్టీలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు తెలియజేస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బండ్లజ్యోతి మాట్లాడారు. గద్వాల మరింత అభివృద్ధి చెందాలంటే ప్రజలు మరోసారి బీఆర్‌ఎస్ అభ్యర్థిని గెలిపించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఉద్యోగస్తులకు అత్యధిక వేతనాలు అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అన్నారు. బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టో అన్ని వర్గాల ప్రజలకు ప్రాధాన్యత కల్పించే విధంగా ఉందని చెప్పారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నింటిని నెరవేర్చుతూ వచ్చారని చెప్పారు. గద్వాల మున్సిపాలిటీకి అధిక నిధులు తీసుకొచ్చి ప్రతివార్డులో పార్కు లు ఏర్పాటు చేయడంతో పాటు సీసీ రో డ్లు, డ్రైన్‌లు, ప్రధాన రహదారులు అన్ని సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేశారన్నారు. గద్వాల మున్సిపాల్టీలో ఏ వార్డు ఎక్కడ ఉందో తెలియని టూరిస్ట్ నాయకులు గ ద్వాల అభివృద్ధి చెందలేదని మాట్లాడుతున్నారని మొదట ఏ వార్డు ఎక్కడుందో తెలుసుకున్న తర్వాత అభివృద్ధిపై మాట్లాడితే బాగుటుందని చెప్పారు. ఈ నెల 30న జరిగే ఎన్నికల్లో బీఆర్‌ఎస్ అభ్యర్థికి సహకరించాలని కోరారు. అదేవిధంగా మున్సిపల్ చైర్మన్ కేశవ్, వైస్ చైర్మన్ బాబర్, ఎమ్మెల్యే తనయుడు సాయిసాకేత్‌రెడ్డిలు 13 వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. వార్డు ల్లో ఆయా వార్డుల కౌ న్సిలర్లు ప్రచారం చేపట్టారు. ఆమె వెంట నా యకులు కృష్ణకుమార్‌రెడ్డి, చక్రధర్‌రెడ్డి, సరళమ్మ, మక్బూల్, కి రణ్ పాల్గొన్నారు.

**గులాబీజెండా ఎగరేద్దాం**

ధరూరు, నవంబర్ 23 : గద్వాల కోటపై గులాబీ జెం డా ఎగురవేసి ము చ్చటగా మూడోసా రి కేసీఆర్‌ను గెలిపించాలని గులా బీ శ్రేణులు ప్ర జలకు పిలుపునిచ్చారు. అసెంబ్లీ ఎన్నికల్లో గ్రామాల్లో బీఆర్‌ఎస్ నాయకుల ఇంటింటి ప్రచారం ముమ్మరంగ కొనసాగుతున్నది. ప్రతి గ్రామంలో నా యకులు ఇంటింటికి వెళ్లి బీఆర్‌ఎస్ ప్రభుత్వం కొత్త పథకాలను వివరిస్తూ కారు గుర్తుకు ఓటేద్దామని విజ్ఞప్తి చేశారు. మండలంలోని మాల్‌దొడ్డి, ఓబులోనిప ల్లి గ్రామాల్లో బీఆర్‌ఎస్ నాయకులు ఇం టింటికీ వెళ్లి కొత్త మ్యానిఫెస్టో కరపత్రా లు పంచుతూ ప్రచారం చేశారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ ముచ్చటగా మూడోసారి కేసీఆర్ సర్కారును గెలిపిద్దామన్నారు. అనవసరం ఆలోచిస్తే 60 ఏండ్ల గోసలు డిసెంబర్ మూడునుంచే ప్రారంభమవుతాయి. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు రాజు, అంజి సాగర్, వీరేశ్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.



మాల్‌దొడ్డిలో ప్రచారంలో బీఆర్‌ఎస్ శ్రేణులు



ఆలూరు ప్రచారంలో ఎంపీపీ, గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్



మల్దకల్‌లో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న బీఆర్‌ఎస్ శ్రేణులు.

**గట్టులో..**

గట్టు, నవంబర్ 23 : బీఆర్‌ఎస్ ఇంటింటి ప్రచారం జోరందుకుంది. ఆలూరులో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జంబు రామన్‌గౌడ్, ఎంపీపీ విజయ్‌కుమార్‌ల ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు ఇంటింటి ప్రచారాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా అభివృద్ధి, సంక్షేమ పథకాలను ఓటర్లకు వివరించారు. గట్టులో బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్ మోహన్‌గౌడ్‌ల ఆధ్వర్యంలో ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్‌కు ఓటు వేయాలని వారు ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమాల్లో ఎంపీటీసీ ఆనంద్‌గౌడ్, నాయకులు రాముశెట్టి, తిమ్మప్ప తదితరులు పాల్గొన్నారు.

**జోరుగా ప్రచారం..**

మల్దకల్, నవంబర్ 23 ; మండలంలోని వివిధ గ్రామాల్లో ఎన్నికలు సమీస్తున్న కొద్ది బీఆర్ఎఎస్ అధ్వర్యంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ఎన్నికల ప్రచారం ఊపందుకుంది. గురువారం మండల కేంద్రంతో పాటు కుర్తిరావుల చెర్వు, మల్లెందొడ్డి,గార్లపాడు, మద్దెలబండ, పెద్ద తండా, చిన్నతండా తదితర గ్రామాల్లో ఎమ్మెల్యే అభ్యర్థి బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి తరపున ఇంటింటి ప్రచారంలో పార్టీ కార్యకర్తలు, నాయకులు మునిగిపోయారు. ఆయా గ్రామాలలో ప్రచారంలో సీఎం కేసీఆర్ అద్వర్యంలో చేసిన అభివృద్ధి పనులను వివరిస్తూ మళ్లీ అధికారంలోకి వస్తే చేసే అభివృద్ధి పనులను ప్రజలకు వివరిస్తూ ముందుకు సాగుతున్నారు. బండ్ల కృష్ణమోహన్‌రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ రాజారెడ్డి, వైస్ ఎంపీపీ పెద్ద వీరన్న, సింగిల్ విండో అధ్యక్షుడు తిమ్మారెడ్డి బీఆర్‌ఎస్ శ్రేణులు, తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్‌ఎస్‌కే మా మద్దతు

- ఐక్య వాల్మీకి పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు రమేశ్

అలంపూర్, నవంబర్ 23 : వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో కలిపేందుకు అన్ని విధాలా ప్రయత్నాలు చేసిన కేసీఆర్ కారు గుర్తుకే మా మద్దతు అని ఐక్య వాల్మీకి పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు రమేశ్, జోగుళాంబ బాలబ్రహేశ్వరస్వామి ఆలయ పాలక మండలి కమిటీ చైర్మన్ చిన్నక్రిష్ణయ్యానాయుడు అన్నారు. గురువారం మండలం కేంద్రంలో వారు విలేకరులతో మాట్లాడారు. ఎస్టీ జాబితాలో కలపడానికి ప్రభుత్వం తీర్మాణం చేసి ఫైల్ కేంద్రానికి పంపితే కేంద్ర ప్రభుత్వం లేని పోని సాకులు చెబుతూ నిర్లక్ష్యం చేస్తూ కాలయాపన చేస్తోందని ఆరోపించారు. మళ్లీ ఎన్నికల్లో గెలిపిస్తే ఎస్టీ జాబితాలో చేర్చుతామని చెప్పి, వాల్మీకులను నమ్మించి మరోమారు మోసం చేయాలని బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు చూస్తున్నాయని ఆరోపించారు. కావున వాల్మీకి సోదరులు ప్రతిపక్షాల మాయమాటలు విని మోసపోవద్దన్నారు. మరోమారు బీఆర్‌ఎస్ పార్టీకే మద్దతు ఇచ్చి అలంపూరులో బీఆర్‌ఎస్ పార్టీ బలపర్చిన అభ్యర్థి విజయుడుని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం నెల క్రితం నియోజకవర్గంలో వాల్మీకి కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం అయిజ మండలంలో పది సెంట్ల స్థలాన్ని ఇచ్చి రూ.25 లక్షల నిధులు కేటాయించిదన్నారు. , అదే విధంగా అలంపూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రక్కన పదిసెంట్ల జాగాకు రూ.25 లక్షల నిధులు కేటాయించి పనులకు సంబంధించి భూమిపూజ కూడా చేసిందని గుర్తు చేశారు. ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి నేతృత్వంలో ఎమ్మెల్యే అభ్యర్థి విజయుడిని భారీ మెజార్టీతో గెలిపిస్తే మరిన్ని ప్రయోజనాలు కలుగుతాయన్నారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు బుక్కాపురం మద్దిలేటి, శేషన్ననాయుడు పాల్గొన్నారు.

## తనిఖీల్లో రూ.3.07 లక్షలు సీజ్

- ఎస్పీ రితి రాజ్

గద్వాల అర్బన్, నవంబర్ 23 : ఎన్నికలలో భాగంగా జిల్లా వ్యాప్తంగా పోలీసులు తనిఖీలు నిర్వహించగా ఎలాంటి రసీదులు లేకుండా తరలిస్తున్న రూ.3,07,000 నగదును సీజ్ చేసినట్లు ఎస్పీ రితిరాజ్ గురువారం ప్రకటనలో పేర్కొన్నారు. ఈ క్రమంలో జిల్లా కేంద్రంలో రూ.1,07,000 మానవపాడులో రూ.2లక్షలు ఎలాంటి రసీదులు లేకుండా ఇద్దరు వ్యక్తులు తరలిస్తున్నట్లు తెలిపారు. వారి వద్ద నుంచి నగదును సీజ్ చేసి గ్రీవెన్స్ కమిటీకి అప్పగించినట్లు తెలిపారు. అనంతరం నగదుకు సంబంధించి పూర్తి ఆధారాలు గ్రీవెన్స్ కమిటీకి అందజేసి నగదును తీసుకువెళ్లాలని వ్యక్తులకు సూచించినట్లు తెలిపారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉందని, జిల్లా పరిధిలో ఎవరు కూడా రూ. 50,000 మించి తీసుకెళ్లకూడదని ఆయన హెచ్చరించారు.

## అక్రమ మద్యం రవాణాపై కేసు నమోదు

గద్వాల అర్బన్, నవంబర్ 23 : ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగ మద్యం రవాణా చేస్తున్న ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ ఎస్‌హెచ్‌వో గోపాల్ తెలిపారు. బుధవారం రాత్రి అయిజ పట్టణంలోని సిటిపాడు చౌరస్తాలో రూట్‌వాచ్ నిర్వహిస్తుండగా నాయకి వివన్న తండ్రి లక్ష్మన్న, వేణిసోంపురం, బోయ అంకె రవికుమార్ తండ్రి ఎర్రన్న సిటిపాడు, సంధ్యపోగు మద్దిలేటి తండ్రి జయన్న సిటిపాడు అయిజ మండలం చెందిన వ్యక్తులు మద్య తరలిస్తుండగా 25.92 లీటర్ల మద్యం, మూడు బైక్‌లను సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## మద్యం పట్టివేత

మల్దకల్, నవంబర్ 23 : మండల కేంద్రంలో అక్రమంగా మద్యం తరలిస్తుండగా గురువారం రాత్రి పట్టుకున్నట్లు ఎసై కల్యాణ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఎసై మాట్లాడుతూ గ్రామానికి చెందిన 6 గురు తమ ద్విచక్ర వాహనాలపై అక్రమంగా గ్రామంలోకి మద్యం తరలిస్తుండగా అదుపులోకి తీసుకున్నటు తెలిపారు. సుమారు వీటి విలువ రూ.1.47లక్షలు ఉంటుందని ఆయన తెలిపారు. మద్యాన్ని తరలిస్తున్నవారిపై కేసులు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

## ఒత్తిడి లేకుండా ఓటు వేయాలి

ధరూరు, నవంబర్ 23 : ఓటు అనేది సామాజిక చైతన్యం, సమాజ మార్పునకు మంచి నాయకుడిని ఎన్నుకునే ఆయుధమని ఎలాంటి ఒత్తిడికిలేకుండా ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని ఎస్ఐ శివానందన్‌గౌడ్ అన్నారు. గురువారం అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా పోలింగ్ బూత్‌లు వున్న గ్రామాల్లో కేంద్ర బలగాలతో ఎస్ఐ ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఎస్పీ రితిరాజ్ ఆదేశాలమేరకు కళాజాత బృందంతో ఓటుపై అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. మండలంలోని గుడ్డెందొడ్డి, మాల్‌దొడ్డి, ద్యాగదొడ్డి గ్రామాల్లో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఎన్నికలు ఫ్రీ అండ్ ఫేర్‌గా జరిగేందుకు ప్రజలందరూ సహకరించాలని కోరారు. అలాగే సీ-విజిల్ యాప్ పని తీరుపై నియమాలపై యువకులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కేంద్ర బలగాలు, కళాజాత బృందం పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**WANTED**

★ రామకృష్ణ గ్రూప్ (AP, న్యూఢిల్లీ No.1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషెంట్ల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గంటల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. వృద్ధుల/పేషెంట్ల సేవకు వర్కర్లను 24x7 మీ ఇంటికి పంపగలము. 9281452762, 9515108830.

NT-314461

**PLOT FOR SALE**

★ EMI Plots in Jadcherla, MUDA Approved Layout గజం: రూ. 8,000/-లకే, 100 పడకల ప్రభుత్వ హాస్పిటల్‌కి అతి చేరువలో, నెలసరి వాయిదా పద్ధతిలో, రూ. 10,000/-కే ప్లాట్లు పొందవచ్చు. స్పాట్ రిజి॥. 7780483434.

NT-314453

**ప్రకటన**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified 4 lines Advt Rs. 200/- Only (B/W) Additional Line 50/- Only

For Advertisement Enquiry Please Contact...

9182777641
9182777654
9182777794